

## వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ చట్టం సీఎం చారిత్రాత్మక నిర్ణయం

- కుటుంబ విలువలను కాపాడే దిశగా ఇది ఒక సంచలనాత్మక అడుగు
- వృద్ధుల సంక్షేమానికి ఇంత గొప్ప చట్టాన్ని తీసుకురావడం పట్లగర్విస్తున్నా : మంత్రి అడ్లూరి

2

RNI NO.TELTEL/2023/87655

# దీక్ష ప్రభ

తెలుగు దినపత్రిక
31-03-2026
మంగళవారం, హైదరాబాద్
సంపుటి: 03 I సంచిక: 362
పేజీలు: 04 I వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్
FOLLOW:
https://epaper.deekshaprabhadaily.com

# 2029నాటికి అందరికీ ఇళ్లు

- కూటమి ప్రభుత్వం వచ్చాక ఇది రెండోసారి గృహప్రవేశాలు చేస్తున్నాం
- పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- ఇప్పటి వరకు రాష్ట్రంలో 5.50 లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తున్నాం
- డిసెంబర్‌లోపు 10 లక్షల ఇళ్లు పేదలకు కట్టించి అందజేస్తాం
- తిరుపతి జిల్లాలో టిడ్కో ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేత

ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ 2029 నాటికి ఇల్లు నిర్మించి ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రతి పేద కుటుంబానికి శాశ్వతంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలనేదే కూటమి సర్కార్ సంకల్పమని తెలి పారు, తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం పుదూరులో టిడ్కో గృహాల గృహ ప్రవేశ కార్యక్రమం లో సీఎం ప్రారంభించారు.

2




## అసోంలో ఒకప్పుడు అస్థిరత, అశాంతి



- గత దశాబ్ద కాలంలో అన్నీ మారిపోయాయి
- డబుల్ ఇంజిన్ ప్రభుత్వం శాంతి స్థాపన కోసం కృషి
- గత పదేళ్లలో నిజాయితీగా అమలు చేసిన శాంతి ఒప్పందాల వల్ల మారిన పరిస్థితులు
- యువత భవిష్యత్తు భద్రత కోసం బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోంది: ప్రధాని మోడీ

2



# నక్సల్ రహిత దేశంగా భారత్‌ను మార్చాం

### బస్తర్‌లో దాదాపు నక్సలిజం అంతమైంది

- బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం చెబుతాం..
- ఆయుధాలను వీడకపోతే అంతుచూస్తాం
- కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్లు అధికారంలో ఉన్నా ఆదివాసీల జీవితాల్లో మార్పు రాలేదు
- వారితోనే దేశంలో నక్సలిజం పెరిగింది
- ఎన్డీఏ అధికారంలోకి వచ్చాకే వారి జీవితాల్లో మార్పులు వచ్చాయి
- నక్సలైట్లను భగత్ సింగ్, బిర్సాముండాలతో పోల్చకూడదు
- ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారు
- మావోయిస్టుల నిర్మూలనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలు

**తెలంగాణలో అనేకమంది మావోయిస్టు అగ్రనేతలు గడువుకు ముందే లొంగిపోయారు**

**అందరూ ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలవాల్సిందే**

**నేషనల్ బ్యూరో, దీక్షప్రభ:**

కేంద్ర ప్రభుత్వం విధించిన గడువు మంగళవారంతో ముగుస్తుండటంతో ఇంకా లొంగిపోని మావోయిస్టుల పరిస్థితిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలోనే దేశంలో మావోయిస్టుల నిర్మూలనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం లోక్‌సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. బస్తర్‌లో దాదాపు నక్సలిజం అంతమైందని ఆయన ప్రకటించారు. బస్తర్ పరిధిలోని ప్రతి గ్రామంలో పాఠశాలలు ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణలో అనేకమంది మావోయిస్టు అగ్రనేతలు గడువుకు ముందే లొంగిపోయారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. నక్సల్స్ అందరూ ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలవాల్సిందేనని..,

మిగతా2లో...

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

- వారు లేకపోతే ముఖ్యమంత్రులు కానీ, మంత్రులు కానీ ఉండేవారా?
- పదవుల కంటే ముందు వారి త్యాగాలను గుర్తించాలి
- వారిని నిర్లక్ష్యం చేసి చారిత్రక తప్పిదం ప్రభుత్వం చేయొద్దు..
- ఉద్యమకారులను గుర్తించి, వారికి తగిన గౌరవం, పునరావాసం కల్పించాలి
- శాసన మండలిలో ఎమ్మెల్సీ విజయశాంతి వ్యాఖ్యలు



2

## మీ లాంటి వాళ్లు సభలో ఉండటం దురదృష్టకరం

- శాసన మండలి ఏర్పాటు అప్పటి నుండి సభ్యులు సస్పెండ్ అయిన దాఖలాలు లేవు
- పెద్దల సభలో సభ్యులు హుందాగా వ్యవహరించాలి
- రాఘవ కన్స్ట్రక్షన్ పై హౌజ్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ సభ్యుల నిరసన
- మండిపడ్డ గుత్తా ..బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు



2

## యుద్ధం ఆపేందుకు కేంద్రం చొరవ తీసుకోవాలి

- పశ్చిమాసియాలో యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తుంది
- ఆసియా దేశాలకు మరింత ప్రమాదకరంగా మారింది
- మన దేశంపైనా తీవ్రమైన ప్రభావం కనిపిస్తున్నది
- ఈ యుద్ధాన్ని ఆపకపోతే ప్రపంచ భవిష్యత్తు ఆందోళనకరం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2




## 2.37 లక్షలకు పైగా ఓటర్లకు ఇంటి వద్దే ఓటు సౌకర్యం

- 85 ఏళ్లు దాటిన వృద్ధ ఓటర్లకు, దివ్యాంగులకు ఈ సదుపాయం
- వీరంతా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వేయవచ్చు
- ఇంటి వద్ద ఓటింగ్ షెడ్యూల్‌ను ఓటరుకు ముందుగానే తెలియజేస్తారు
- ఈ ప్రక్రియ ఏప్రిల్ 5వ తేదీలోగా పూర్తవుతుంది
- మొదటిసారి ఓటరు అందుబాటులో లేకపోతే, రెండోసారి కూడా ప్రయత్నిస్తాం

2

# ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థ



- దేశంలో చట్టాలను అధ్యయనం చేసి పకడ్బందీ వ్యవస్థను రూపొందిస్తాం
- నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే ఎక్కువే
- ప్రజలకు దొడ్డుబియ్యం ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని గ్రహించాం
- సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గింది
- 86 శాతం తెలంగాణ ప్రజలు సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారు
- రైతులకు లాభం చేకూర్చడమే కాదు.. పేదల ఆకలి తీరుస్తున్నాం
- దేశంలో రైతుల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ కనీస మద్దతు ధర చట్టం తెచ్చింది
- పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పించాలి
- వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం
- మీడియాతో చిట్ చాట్ లో సీఎం రేవంత్ రెడ్డి

2



2

## సర్పంచుల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు

- గతంలో బీఆర్ఎస్ పాలనలో సర్పంచుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది
- చేసిన పనులకు బిల్లులు చెల్లించలేక, ఒత్తిడితో కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు
- ఎన్నికల ముందు పెండింగ్ బిల్లులను విడుదల చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ
- అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా ఆ హామీలు అమలు కాలేదు
- పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించాలి
- బీజేపీ చీఫ్ రాంచందర్‌రావు

## తెలంగాణ అసెంబ్లీ నిరవధిక వాయిదా..



2



# జై కిసాన్ పార్కులో పి 4 వార్షికోత్సవం

- దత్తత తీసుకున్న మార్గదర్శకులకు అభినందించిన
- ఎమ్మెల్యే గిత్త జయ సూర్య



**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూరు పట్టణముందు జై కిసాన్ పార్కులో 4 వార్షికోత్సవం అధికారుల సమక్షంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయ సూర్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు మార్గదర్శకులుగా మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి,విజయవాణి స్కూల్ కరస్పాండెంట్ సుబ్బారెడ్డి,గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ శాంతిరాజు వీరు కొన్ని కుటుంబాలను దత్తత తీసుకొని ఆర్థికంగా ఆదుకున్నారు. అందులో భాగంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి ఒక కుటుంబానికి మార్గదర్శులు ఆ కుటుంబాన్ని దత్తత తీసుకున్నారు.నందికొట్కూరు మండలం బొల్లవరం గ్రామం నందు బోరెల్లి సుగుణమ్మకు ముగ్గురు కుమార్తెలు కుటుంబ పోషణ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబాన్ని నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి మార్గదర్సులుగా ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని దత్తతగా తీసుకున్నారు. రెండో అమ్మాయి శృతి చదువులో మంచి నైపుణ్యం కలిగిన ఆ అమ్మాయికి బిఎస్సి నర్సింగ్లో సీటు వచ్చింది చదువుకోడానికి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న చదువుకోడానికి ప్రోత్సహించి ఆర్థికంగా కాలేజీ ఫీజు 2 లక్షల 70 వేల తొ వారి కుటుంబంలో ఆర్థికంగా బలోపితం చేయడానికి కృషి చేశారు.అదేవిధంగా విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శాంతిరాజు దమగట్ల రైతులను 24 కుటుంబాలను దత్తత తీసుకున్నరు. దత్తత తీసుకున్న కుటుంబాలకు శాంతి రాజు పురుగుమందులు, తెగుళ్ళ మందులు, సహాయం చేసి వారి కుటుంబాన్ని ఆదుకుంటున్నారు. అందుకు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య దత్తత తీసుకున్న మార్గదర్శకులకు అభినందించారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం రాష్ట్రంలో మార్గదర్శకులు ఎంతోమంది ముందుకు వచ్చి ఇలాంటి పేద కుటుంబాలను మార్గదర్శకంగా దత్తత తీసుకొని రాష్ట్ర అభివృద్ధిలో తోడ్పడాలని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి డిస్టిక్ హార్టికల్చర్ ఆఫీసర్ నాగరాజు రెవెన్యూ డిపార్ట్మెంట్ మరియు మున్సిపల్ సిబ్బంది,ఈ సంవత్సరం నాయకులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ సర్పంచుల సంఘం నిజాంబాద్ జిల్లా ఇన్చార్జిగా నరహరి సునీల్



**పోతంగల్,దీక్ష ప్రభ:** తెలంగాణ సర్పంచుల సంఘం నిజామాబాద్ జిల్లా ఇన్చార్జిగా పోతంగల్ మండలం కారేగాం గ్రామ సర్పంచ్ నరహరి సునీల్ నియమిస్తూ తెలంగాణ సర్పంచ్ ల సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి సోమవారం ఆయనకు హైదరాబాదులోని కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పారేగాం సర్పంచ్ నరహరి సునీల్ మాట్లాడుతూ.. తెలంగాణ సర్పంచ్ ల సంఘం నిజామాబాద్ జిల్లా ఇన్చార్జిగా బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన తనను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. నిజామాబాద్ జిల్లా సర్పంచ్ల సమస్యలు,జిల్లాలోని ఆయా గ్రామాల్లో జరిగే అభివృద్ధి కోసం తాను తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# శ్రీ శ్రీ సుంకుల పరమేశ్వరి దేవి

- విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో
- మాండ్రా శివానందరెడ్డి

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూరు మండలం కోళ్లబావాపురం గ్రామంలో జరిగిన ఈరన్నస్వామి ,మల్లన్నస్వామి, శివన్న స్వామి ధ్వజ సహిత శ్రీ శ్రీ సుంకులా పరమేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్టా నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జయరామిరెడ్డి,తిరుపాలు,భగవాన్, బాలీశ్వరయ్య మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హరీష్ రావు అవినీతిపరులకు వత్తాసు పలకడం దురదృష్టకరం

- కోట్లలో అవినీతిని చిన్న తప్పు అని సంబోధించటం ఎంత వరకు సమంజసం
- అవినీతిపరులను వెనకేసుకొస్తున్నారు..మీ వాటా ఎంత?
- ఎమ్మెల్యే అవినీతిని బహిర్గతం చేస్తాం
- పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్



**రామచంద్రాపురం,దీక్ష ప్రభ:** దేవాలయం లాంటి పవిత్రమైన అసెంబ్లీలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అభివృద్ధి గురించి, ప్రజా సమస్యలపై మాట్లాడితే బాగుండేదని, అసెంబ్లీలో మైనింగ్ పై చర్చ జరిగిన సందర్భంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తమ్ముడు గూడెం మధుసూదన్ రెడ్డి వందల కోట్ల రూపాయల అవినీతిని చిన్న తప్పు అని సంబోదించటం ఎంత వరకు సమంజసమని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఎద్దేవా చేశారు. సోమవారం రామచంద్రాపురం పట్టణం అశోక్ నగర్ లో కాట శ్రీనివాస్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. హరీష్ రావు నిజాయితీ పరుడైతే గూడెం మధుసూదన్ రెడ్డి మైనింగ్ అవకతవకలపై సిబి సీఐడికి ఎంక్వేయిరి వేయించండని డిమాండ్ చేశారు. స్కామర్లకు,అవినీతి పరులకు, కబ్జాదారులకు వత్తాసుపలుకుతూ హరీశ్ రావు మాట్లాడటం దురదృష్టకరమన్నారు. హరీష్ రావు మంత్రిగా ఉన్నప్పుడే లక్డారంలో అక్రమ మైనింగ్ జరుగుతుందని, అప్పటి మైనింగ్ అధికారులు క్లోజర్ లెటర్ ఇవ్వడం నిజం కాదా అని ప్రశ్నించారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని క్రషర్లకు సంబంధించి దేనికి సరైన అనుమతులు లేవన్నారు. 2023లో 38క్రషర్లలో ఎన్ క్రోచ్ చేసుకుని మైనింగ్ చేస్తే మీరే అదికారంలో ఉండి హరీష్ రావు ఏంచేశారన్నారు. 380కోట్ల అక్రమ మైనింగ్ సంపాదన చిన్న విషయమా అని అన్నారు. అక్రమ మైనింగ్ మాఫియా జరుగుతున్నా బీఆర్ఎస్ ప్రభుత్వం ఊరుకుందంటే మీ వాటా ఎంత అని ప్రశ్నించారు. కబ్జాదారులను, అక్రమ మైనింగ్ మాఫియాను వెనకేసుకుని వస్తున్న హరీష్ రావుకు భాగస్వామ్యం, వీటిపై ఆయన వాటా ఉందా అనే అనుమానాలు ఉత్పన్నం అవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ భూములలో వందలకోట్ల రూపాయల స్కాం జరిగితే ఏంచేశారని ఖాజీపల్లి, కుత్బుల్లాపూర్ సరిహద్దుల్లో ఫైర్ స్టేషన్ కోసం 90కోట్ల కుంభకోణంపై ఏం చేశారని ప్రశ్నించారు. ఇంద్రేశం 450 సర్వేనంబర్ లో 1.12ఎకరాల భూమి, పోచారం సర్వే నంబర్ 62లో వంద ఇళ్లు, భూకబ్జాలతో వందల, వేల కోట్ల రూపాయల అక్రమార్జనకు పాల్పడిన ఎమ్మెల్యే, అనుచరులపై చర్య లేవి అన్నారు. పాటి గ్రామంలోని ఆనంద్ నగర్ లో ఎమ్మెల్యే మేనల్లుడు జంగారెడ్డి కబ్జాచేసి ప్లాట్ల ఓనర్లపై దౌర్జన్యం చేస్తే హైడ్రా కాపాడిందన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన అక్రమాలకు వాళ్లు ఇళ్లలో కన్నా జైళ్లలోనే ఎక్కువ రోజులు ఉండాల్సి ఉంటుందన్నారు. ఆరుట్లలో అక్రమ మైనింగ్ జరిగినా అపుడు ఎవరూ పట్టించుకోలేదని, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అక్రమాలపై సిట్ వేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆస్తులను కాపాడుకోవడానికి ఊసరవెల్లి అవతారం ఎత్తుతాడని, పార్టీ ఫిరాయింపు దారుడు, కబ్జాదారుడు, అక్రమ మైనింగ్ మాఫియా చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి, అతని తమ్ముడు మధుసూదన్ రెడ్డి లకు మద్దతు పలుకుతున్న హరీశ్ రావుకు చిత్తశుద్ధి ఉంటే సిట్ వేయాలన్నారు. కల్వకుంట్ల కవిత 5నెలలు జైలులో ఉంటే బాధపడని హరీశ్ రావుకు గూడెం మధుసూదన్ రెడ్డికి వత్తాసుపలకడం వెనుక హరీశ్ రావు వాటా ఎంతో వెల్లడించాలన్నారు. దేశంలో ఏ ఎమ్మెల్యే దగ్గర లేని విధంగా లక్ష గజాల డాక్యూమెంట్లు,కిలోల కొద్ది బంగారం, వేల కోట్ల ఆస్థుల పత్రాలను ఈడి అటాచ్ చేసిందని గుర్తు చేశారు. పాసుపుస్తకాలు ఇప్పిస్తామని 117మంది రైతుల దగ్గర ఎమ్మెల్యే అనుచరులు డబ్బులు వసూలు చేశారన్నారు. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అభివృద్ధి పనుల నిధులను దిగమింగారని, 2014లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆస్తులు ఎంత, 2026లో ఉన్న ఆస్తులు ఎంత వాటిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. గూడెం మహిపాల్ రెడ్డి సోదరులను తన తమ్ముళ్లు అని చెప్పుకోవడం కంటే పార్టనర్ అని చెప్పుకోవడం సమంజసంగా ఉంటుందేమో అని హరీష్ రావు ఆలోచించాలన్నారు. ఆంధ్రా పార్టీ అని అప్పట్లో వైఎస్సార్ సీపీ ర్యాలీని అడ్డుకున్న బీఆర్ఎస్ నేతలపై లాఠీ చార్జీ చేయించిన మహిపాల్ రెడ్డికి హరీష్ రావు మద్దతు తెలపడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే అవినీతిపై నిజాలు తేల్చే వరకు పోరాటం చేస్తామన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శశిధర్ రెడ్డి,సుధాకర్ గౌడ్,చంద్రారెడ్డి, రవీందర్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,గోపాల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతో డిజిటల్ మోసాలను అధిగమించండి


- గీతం విద్యార్థులకు సైబర్ నిపుణుల సూచన
- సైబర్ అవగాహనపై చైతన్యపరచేలా శిక్షణ



**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** సైబర్ నేరాలను నివారించడానికి అవసరమైన జ్ఞానాన్ని సమకూర్చుకుని, అవగాహనతో డిజిటల్ మోసాలని అధిగమించాలని హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థులకు సైబర్ నిపుణులు సూచించారు. సైబర్ భద్రతపై మరింత అవగాహనను సమాజంలో వ్యాప్తిచేయగల బాధ్యతాయుతమైన డిజిటల్ పౌరులుగా ఎదగాలని అభిలషించారు. గీతంలోని సైబర్ స్పేసుపై అవగాహన, బాధ్యతాయుతమైన కార్యక్రమం (స్పార్క్ క్లబ్) విద్యార్థుల కోసం 'సైబర్ అవగాహన, చైతన్య సదస్సు'ను సోమవారం నిర్వహించారు. దీనిని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, న్యూఢిల్లీకి చెందిన ఇండియా ఫ్యూచర్ ఫౌండేషన్ (ఐఎఫ్ఎఫ్), సైబరాబాదుకు చెందిన సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీఎస్సీ) సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ స్వల్ప వ్యవధి శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎస్.వి.హరికృష్ణ, సంగారెడ్డి డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఎస్సీఎస్సీకి చెందిన రష్మి శ్రీవాస్తవ, ఇండియా ఫ్యూచర్ ఫౌండేషన్ (ఐఎఫ్ఎఫ్)కు చెందిన శాలిని రాథోర్, శిఖర్ ద్వివేది వంటి నిపుణులు పాల్గొని, సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించారు. డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండటంపై ఆచరణాత్మక మార్గదర్శకత్వాన్ని అందిస్తూ, ఆసక్తికరమైన, ప్రయోగాత్మక శిక్షణా కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. బాధ్యతాయుతమైన ఆన్ లైన్ ప్రవర్తనను నిపుణులు ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఎలాంటి హానికరమైన లేదా అనైతిక డిజిటల్ కార్యకలాపాలను ప్రోత్సహించవద్దని, ఒకవేళ ఏదైనా ఆన్ లైన్ మోసం జరిగిన వెంటనే సైబర్ నేరాల జాతీయ హెల్ప్ లైన్ 1930లో కానీ, లేదా cybercrime.gov.in ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సైబర్ పరిశుభ్రతపై అవగాహన, పాస్వర్డ్ నిర్వహణ, ప్రామాణీకరణ ఉత్తమ పద్ధతులు, ఈమెయిల్, మెసేజింగ్, సోషల్ మీడియా ప్లాట్ ఫారాల సురక్షిత వినియోగం వంటి కీలక అంశాలను సృజిస్తూ, 'సైబర్ హైజీన్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్'ను నిర్వహించారు. స్కార్క్ క్లబ్ ద్వారా తమ సమాజాలలో సైబర్ అవగాహనను వ్యాప్తిచేయడంలో చురుకుగా పాల్గొనమని విద్యార్థులను ప్రోత్సహించారు. పరిశ్రమ నిపుణుల నుంచి నేరుగా నేర్చుకునే ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని గీతం కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రజోపయోగం కోసం ఉమ్మడి కార్యక్రమాలకు గల మార్గాలను అన్వేషించడానికి గీతం సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ లను సందర్శించాలని నిపుణులను సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా ఆహ్వానించారు. ఈ కార్యశాలను కృత్రిమ మేధస్సుడేటా సైన్స్ (ఏఐ&డీఎస్) విభాగాధిపతి డాక్టర్ వి.శిరీష నిర్వహించగా, అదే విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.శశివర్ధన్ సమన్వయం చేశారు.

# శివాలయం కోసం స్థలం వదలాల్సిందే..!

- శివ భక్తుల మనోభావాలతో ఆడుకుంటే దుష్పరిణామాలు తప్పవు
- స్కూల్ నిర్మాణం కోసం ఎవరూ అడ్డుపడటం లేదు శివాలయం భూమిని ఆక్రమిస్తే ఊరుకోం
- బాన్సువాడ నియోజకవర్గం బిజెపి నాయకులు కోనేరు శశాంక్



**పోతంగల్,దీక్ష ప్రభ:** బాన్సువాడ నియోజకవర్గం పొతంగల్ మండలంలోని రామ్ గంగానగర్ గ్రామంలో శివాలయం వద్ద ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణము చేయడం గొప్ప విషయమని నిర్మాణంలో భాగంగా శివాలయం భూమిని గతంలో సర్వే చేసి నిర్ణయించిన దానికి విరుద్ధంగా స్కూల్ నిర్మాణం చేపట్టడానికి పూనుకోవడం శివ భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే అని బిజెపి బాన్సువాడ నియోజకవర్గ నాయకులు కోనేరు శశాంక్ అన్నారు శివాలయం కోసం స్థలం వదిలి స్కూల్ నిర్మాణం చేపట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రామ్ గంగానగర్లో శివాలయం భూమి ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం వాడుకోవడం పై గ్రామస్తులు దురాక్రమనను గమనించి ఆవేదన వ్యక్తం చేయడంతో హిందూ సంఘాలు, శివాలయ భక్తులు అక్కడకు చేరుకొని సోమవారం నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న బాన్సువాడ నియోజకవర్గ బిజెపి నాయకులు ఎన్ ఆర్ ఐ కోనేరు శశాంక్, సీనియర్ నాయకులు ప్రకాష్ పటేల్ , పోతంగల్ మండల నాయకులు కార్యకర్తలు ఆలయం వద్దకు చేరుకొని గ్రామస్తులను హిందూ సంఘాలతో సమాలోచన చేసి గ్రామానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ రావడం ఎంతో గొప్ప విషయము అదేవిధంగా గ్రామంలో ఉన్న శివాలయము కూడా గ్రామస్తుల జీవితంలో భాగమని తెలియజేస్తూ ఈ నిర్మాణాన్ని అందరు పెద్దల సమక్షంలో సమాలోచన చేసి మందిరానికి కేటాయించిన భూమిని వదిలేసి మిగతా భూమిలో స్కూల్ నిర్మాణం చేపట్టి భవిష్యత్తు తరాలకు మంచి విద్యతోపాటు మంచి జీవనాన్ని అందించడంతోపాటు హిందూ దేవాలయాలను పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ హట్కర్ సతీష్,సోంపూర్ నాయకులు చాకురే గంగాధర్ గారు, భూమి పట్టాదారులు హూన్నా గ్రామపెద్దలు,పలు హిందూ సంఘాలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటగిరిలో విరాట్ హిందూ సమ్మేళనం

- భారీ సంఖ్యలో పాల్గొన్న హిందూ బంధువులు
- కోటగిరి అయ్యప్ప ఆలయంలో పన్నుల పండుగగా విరాట్ హిందూ సమ్మేళనం




కోటగిరి,దీక్ష ప్రభ: కోటగిరి మండల కేంద్రంలో హిందూ సంఘాలు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విరాట్ హిందూ సమ్మేళనం పండగ వాతావరణంలో జరిగింది. విరాట్ హిందూ సమ్మేళనానికి హిందూ బంధువులంతా అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కోటగిరి మండలంలోని ఆయా గ్రామాల నుండి హిందూ బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొనడంతో అయ్యప్ప ఆలయంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. హిందువులంతా ఐకమత్యంగా ఉండాలని, రాజకీయంగా ఆర్థికంగా అందరూ ఎదగాలని సూచించారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కులాలను పక్కన పెట్టి పనిచేయాలని అన్నారు.హిందువులంతా ఒకే కుటుంబానికి చెందిన వారని ఇతర మతాలు ఎప్పుడు పుట్టాయో అందరికీ తెలుసు అని హిందూ మతం ఈ భూమిపై అనాదిగా ఉన్న గొప్ప మతమని అన్నారు. హిందువులంతా తమ పిల్లలకు ధర్మం గురించి, భగవంతుని గురించి, హిందూ ధర్మ రక్షణ గురించి,పురాణాలు ఇతిహాసాల గురించి,ఇతరులను గౌరవించే విషయాల గురించి నేర్పుతూ ఉండాలని అన్నారు. శ్రీరాముడి భావాలను పిల్లలకు ఎప్పటికప్పుడు చెబుతూ వారిని శ్రీరాముడులా ధర్మ మార్గంలో నడిచి ధర్మ రక్షణ కోసం పనిచేయడానికి ప్రేరేపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ తెలంగాణ సహ ప్రాంత ప్రచారక్ ప్రభు కుమార్, విహెచ్ పీ ప్రాంత మాతృశక్తి, ప్రధాన కార్యదర్శి నిశాంత్ సేట్, బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్, కోటగిరి వేద పండితులు రాజు మహారాజ్, బిజెపి బాన్సువాడ నియోజకవర్గ నాయకులు కోనేరు శశాంక్,గ్రామ సర్పంచ్ బర్ల మధుకర్,ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు,యువకులు,చిన్నారులు పాల్గొన్నారు.

## సామూహిక నూతన గృహాల ప్రారంభోత్సవం

**ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య**

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సామూహిక నూతన గృహాల ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలం మైనార్టీ కాలనీలో గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యంలో సామూహిక నూతన గృహాల ప్రారంభోత్సవంలో నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రత్యేక అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాండ్ర సూరంద్రనాథ్ రెడ్డి,రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు,సొసైటీ చైర్మన్ గోవిందు, యూనిట్ ఇంచార్జ్ నబి రసూల్,భాస్కర్ రెడ్డి,సుబ్బారెడ్డి,అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






Printed,Published,Edited, & owned by **Rathod Vinod Kumar** Published from **SNEHITHA PUBLICATIONS** Falcon Printing press, # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code :502220, Printed At Falcon Printing Press # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code: 502220, Editor: **Rathod Vinod Kumar**. RNI NO. TELTEL/2023/87655,Cell : 9550021491,7893532721, Gmail: deekshaprabhatelugudaily@gmail.com